ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శనివారం 31 అక్టోబర్ 2026

మబ్బుల మోత.. వానల జోరు.. హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్!

ఉరుములు, మెరుపులతో దంచుడే..30-40 కి.మీ. వేగంతో గాలులు!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 31:

తెలంగాణలో వరుణుడి హడావుడి కంటిన్యూ కానుంది. హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వెదర్ డిపార్ట్ మెంట్ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గంటకు 30-40 కి.మీ. స్పీడుతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు పడే ఛాన్స్ ఉంది. భూపాలపల్లి నుంచి ఖమ్మం, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, మేడ్చల్ వరకు వర్ష సూచన ఉంది. నిన్నటి భారీ వానతో సిటీ రోడ్లు జలమయం కాగా, ఇవాళ తీవ్రత కొంత తగ్గొచ్చని అంచనా. పబ్లిక్ అలర్ట్‌గా ఉండాలని సూచన.





ఎల్‌నినో ఎఫెక్ట్‌కు సర్కార్ అలర్ట్..తాగునీటికి రూ.120 కోట్ల వాటర్ ప్యాకేజీ!

2 లో



ఢిల్లీలో ఇండీ కూటమి దండోరా.. రాహుల్ పిలుపు జోరు!

2 లో



ఉక్కుమనిషికి మోదీ సలాం.. ఏక్తానగర్‌లో ఘన నివాళి!

2 లో



రాక రాక వచ్చిన వాన..నాలా నీళ్లల్ల మందుబాబుల నాగిని స్టెప్పులు!

3 లో

వీహెచ్ యాగం పవరా?.. తుఫాన్ ఎఫెక్టా..?



- అంబర్‌పేట కాంగ్రెస్ క్రెడిట్ వార్..హైదరాబాద్ హ్యాంగోవర్!
- గ్రేటర్ పాలిటిక్స్‌లో సరికొత్త డైలాగ్!
- వర్షం పడితే క్రెడిట్ హస్తానిది.. !
- ట్రాఫిక్ జామ్ అయితే బ్లేమ్ జీహెచ్ఎంసీది!
- వరుణ దేవుడే కన్ఫ్యూజ్..!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 31:అంబర్‌పేటలో యాగం చేస్తే.. హైదరాబాద్‌లో వాన పడిందా..? లేక తుఫాన్ వచ్చి తన పని తాను చేసుకుపోయిందా..? ఇదేం కన్ఫ్యూజన్ భాయ్..! వరుణ దేవుడి వర్షానికి ఇప్పుడు గ్రేటర్‌లో పొలిటికల్ క్రెడిట్ ఫైట్ నడుస్తోంది. వర్షాలు లేవని మూడు రోజుల క్రితం వీహెచ్ వరుణ యాగం చేస్తే.. శుక్రవారం సడన్‌గా వరుణుడు గర్జించాడు. ఇంకేముంది, "మా యాగం మహిమే" అంటూ కాంగ్రెస్ నేతలు భక్తి టచ్ ఇచ్చి మరీ ప్రచారం షురూ చేశారు.

యాగం జరిగిన రెండ్రోజులకే దంచికొట్టిన వాన.

వర్షాలు ముఖం చాటేస్తున్నాయని మూడు రోజుల క్రితం అంబర్‌పేట మహంకాళి ఆలయంలో సీనియర్ కాంగ్రెస్ నేత, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు మహా రుద్ర వరుణ యాగం నిర్వహించారు. అంతే.. శుక్రవారం ఒక్కసారిగా హైదరాబాద్‌పై వరుణుడు గర్జించాడు. భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయం.. ట్రాఫిక్ ఎక్కడికక్కడ జామ్.. వాహనదారులకు చుక్కలు కనిపించాయి.
ఇంకేముంది.. హస్తం నేతలకు దొరికిందే ఛాన్స్!
మా వీహెచ్ యాగం పవర్ చూపించిందని సోషల్ మీడియాలో పోటా పోటీగా కాంగ్రెస్ నేతల ప్రచారం చేపట్టిర్రు..మహంకాళి అమ్మవారి దయ.. వరుణ దేవుడి కరుణ అంటూ భక్తి టచ్ ఇస్తుర్రు..మూడు రోజులు యాగం చేసినందుకే వర్షం పడ్డదని.. ఇదే మా సక్సెస్ స్టోరీ అంటూ జబ్బలు చాచుడు మొదలు పెట్టిర్రు..మరోవైపు ఇదంతా తుఫాన్ ప్రభావమని, యాగానికి వర్షానికి సంబంధం ఏంటని కొందరు ఎదురు ప్రశ్నలు వేస్తున్నరు.

అసలు పంచ్ ఏందంటే..?

వర్షం పడితే యాగం ఖాతాలో.. ట్రాఫిక్ జామ్ అయితే జీహెచ్ఎంసీ ఖాతాలోనా? రోడ్లు మునిగితే ప్రకృతి ప్రకోపమా..
యాగం సక్సెస్‌కు వరుణుడిచ్చిన రిటర్న్ గిఫ్టా?ఒక వర్గానికి ఇది యాగం మ్యాజిక్.. మరో వర్గానికి సైక్లోన్ ట్రాజిక్..!
మొత్తానికి వానొచ్చి నగరాన్ని తడిపితే.. క్రెడిట్ కోసం నేతలు మాత్రం ఒకరినొకరు తడిపేసుకుంటున్నరు..వరుణ దేవుడికి తెలియాలి గానీ.. ఈ క్రెడిట్ వార్ చూస్తే ఆయన కూడా కన్ఫ్యూజ్ అవుతాడేమో భాయ్!

కుక్కల బెడదకు చెక్..దోమలపై ఫాగింగ్ షురూ!

జనంలోకి కాలేరు.. అధికారులకు క్లాస్! సమస్యలపై స్పాట్ విజిట్..


ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 31:



అంబర్‌పేటలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఫోకస్ పెట్టారు. నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తూ జనాల గోసలు స్వయంగా విన్నారు. కుక్కల బెడద, దోమల దండయాత్ర, స్ట్రీట్ లైట్ల సమస్యలపై గోల్నాక క్యాంప్ ఆఫీసు కాడ జీహెచ్ఎంసీ, జోనల్ కమిషనర్, ఏఈలు తదితర అధికారులతో రివ్యూ మీటింగ్ పెట్టారు. ఫాగింగ్, శానిటేషన్, వీధి దీపాల రిపేర్లను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు కోఆర్డినేషన్‌తో పనిచేయాలని స్పష్టం చేశారు.

అంబర్‌పేట ఖాకీ పగ్గాలు ముత్తు చేతికి!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 31



:అంబర్‌పేట పోలీస్ స్టేషన్‌కు కొత్త ఇన్‌స్పెక్టర్‌గా కొత్తపల్లి ముత్తు శనివారం ఛార్జ్ తీసుకున్నారు. ఇక్కడ విధులు నిర్వహించిన టి.కిరణ్ కుమార్ సీపీ ఆఫీస్‌కు ట్రాన్స్‌ఫర్ కావడంతో ఆయన ప్లేస్‌లో ముత్తు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏరియాలో లా అండ్ ఆర్డర్ మెయింటైన్ చేస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు ఫస్ట్ ప్రయారిటీ ఇస్తామని ముత్తు చెప్పుకొచ్చాడు.



పేదరికానికి మోదీ సర్కార్ చెక్..

49.6 కోట్ల మందికి రిలీఫ్!

57.7 శాతం నుంచి 16.1 శాతానికి పేదరికం డౌన్..

వరల్డ్ బ్యాంక్ రిపోర్టును ఉటంకించిన కిషన్ రెడ్డి సారు!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 31

:దేశంలో 2011-23 మధ్య 49.6 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. వరల్డ్ బ్యాంక్ పోవర్ట ఢ ఈక్వల్టీ బ్రీఫ్ ప్రకారం పేదరిక రేటు 57.7 నుంచి 16.1 శాతానికి తగ్గిందన్నారు. తీవ్ర పేదరికం 27.1 నుంచి 2.6 శాతానికి పడిపోయిందని తెలిపారు. 80 కోట్ల మందికి ఉచిత రేషన్, 13.4 కోట్ల కొత్త ఉద్యోగాలు, ఉజ్వల, జల్ జీవన్ పథకాలతో పేదల జీవితాల్లో మార్పు వచ్చిందన్నారు. 487 కేన్సర్ మందుల బ్రాండ్ల ధరలు తగ్గించడంతో ప్రజలకు ఏటా రూ.2,500 కోట్ల ఆదా కానుందని పేర్కొన్నారు. ఈ మార్పుకు మోదీ పాలనే కారణమని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు.

అమిత్ షా రాకతో.. హైదరాబాద్‌లో కమల పాదయాత్రకు జోష్!

నవంబర్ 2న బషీర్‌బాగ్ టు మొజంజాహి మార్కెట్.. కిషన్‌రెడ్డి దిశానిర్దేశం!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 31



:హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర, ఎమ్మెల్సీ ఓటర్ నమోదు సన్నాహక సమావేశం సిటీ ఆఫీస్‌లో జరిగింది. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధే బీజేపీ లక్ష్యమని, నవంబర్ 2న అమిత్ షా రాకతో పాదయాత్రకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడనుందన్నారు. బషీర్‌బాగ్ అమ్మవారి ఆలయం నుంచి మొజంజాహి ఫ్లవర్ మార్కెట్ వరకు యాత్ర సాగనుంది. జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మీటింగ్‌లో జి.భరత్ గౌడ్, కృష్ణ యాదవ్, ఏడెల్లి అజయ్ కుమార్, డా. ఓ.శ్రీనివాస్‌రెడ్డి, వెరెల్లి చంద్రశేఖర్, ఆనంద్ గౌడ్, రాములు, ప్రేమ్ సింగ్ రాథోడ్, రాజశేఖర్‌రెడ్డి, సి.కృష్ణ గౌడ్, కీర్తిరెడ్డి, బంగారు ప్రశాంత్, బండారు విజయలక్ష్మి, ప్రేమ్ కుమార్, గడ్డం వెంకటస్వామి, కన్నె రమేష్ యాదవ్, మోతుకుల శ్యామ్‌రాజ్, పవన్ కుమార్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబర్‌పేట ఖాకీలో..కిరణ్ కుమార్‌ది స్పెషల్ మార్క్!

బదిలీ సీపీ ఆఫీస్‌కు..కానీ జనాల గుండెల్లో చెరగని ఇంప్రెషన్!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 31



:అంబర్‌పేట పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా టి.కిరణ్ కుమార్ తనదైన ముద్ర వేశారు. బోనాలు, దసరా సమ్మేళనం, రంజాన్ నమాజులు.. ప్రతి ఫెస్టివల్‌లో పక్కా బందోబస్తుతో శాంతిభద్రతలను మెయింటైన్ చేశారు. సైబర్ క్రైమ్స్, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలకు దగ్గరయ్యారు. మచ్చలేని నిజాయితీ, డ్యూటీలో నిబద్ధతతో పబ్లిక్‌లో మంచి పేరు సంపాదించారు. తాజాగా సీపీ ఆఫీస్‌కు ట్రాన్స్‌ఫర్ అయినా..అంబర్‌పేటలో ఆయన చేసిన సర్వీస్‌కు జనాల నుంచి ప్రశంసలు అందుతున్నాయి.

ఇయ్యాల్టి న్యూస్
NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

50 ఏళ్ల మహిళా క్రికెట్ ప్రస్థానం.. కష్టాల నుంచి ప్రపంచకప్ విజయాల దాకా!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 31:

భారత మహిళా క్రికెట్‌కు స్వర్ణోత్సవ వేళ.. సరిగ్గా 50 ఏళ్ల కిందట 1976 అక్టోబర్ 31న బెంగళూరులో వెస్టిండీస్‌తో తొలి టెస్టు ఆడిన భారత అమ్మాయిలు చరిత్ర సృష్టించారు. ఆ మ్యాచ్‌లో 17 ఏళ్ల శుభాంగి కులకర్ణి 48 పరుగులకే 5 వికెట్లు తీసి అదరగొట్టారు. అప్పట్లో సొంత ఖర్చులతో రైలు ప్రయాణాలు.. ఇప్పుడు విమాన ప్రయాణాలు, సమాన మ్యాచ్ ఫీజులు, మహిళల ప్రీమియర్ లీగ్! నాటి కష్టాల నుంచి నేటి ప్రపంచకప్ విజయాల దాకా.. భారత మహిళా క్రికెట్ ప్రస్థానం నిజంగా గర్వకారణం!



నింగిలోకి నావిక్ దూసుకెళ్లె..
ఇస్రో ఖాతాలో మరో కిర్రాక్ విజయం!

జీఎస్ఎల్వీ-ఎఫ్18 సక్సెస్.. నిర్దేశిత కక్ష్యలోకి ఎన్వీఎస్-03 ఉపగ్రహం

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ అక్టోబర్ 31:

అంతరిక్ష రంగంలో భారత్ మరో ఘనత సాధించింది. శ్రీహరికోట నుంచి నిన్న శు క్రవారం రాత్రి 11.51 గంటలకు నిప్పులు చిమ్ముతూ దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్.. సుమారు 18 నిమిషాల్లో ఎన్వీఎస్-03 ఉపగ్రహాన్ని జీటీఓ కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది. రాకెట్‌లోని మూడు దశలూ సక్సెస్ కాగా, కీలకమైన క్రయోజెనిక్ దశ కూడా అనుకున్నట్లే పనిచేసింది. నావిక్ నావిగేషన్ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. ఈ విజయంపై ప్రధాని మోదీ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. దేశీయ సాంకేతిక స్వావలంబనకు ఇదో కీలక ముందడుగని కొనియాడారు.

18వ అంతస్తు నుంచి దూకి తల్లి, కొడుకు మృతి..
భర్తకు మరో పెళ్లి చేసుకోవాలంటూ లేఖ!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ అక్టోబర్ 31:



వెన్నెముక అనారోగ్యం.. మనసులో ఎన్నో ఆందోళనలు.. చివరకు పూణేలో విషాద ఘటన జరిగింది. పింప్రి-చించ్‌వాడ్‌లో 33 ఏళ్ల ఏక్తా తన ఆరేళ్ల కుమారుడు మాధవ్‌తో కలిసి 18వ అంతస్తు నుంచి దూకి ప్రాణాలు కోల్పోయింది. ఘటనా స్థలంలో ఏడు పేజీల లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తన మరణానంతరం భర్త మరో పెళ్లి చేసుకుని కొత్త జీవితం ప్రారంభించాలని అందులో కోరినట్లు సమాచారం. తల్లి, బిడ్డ మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐడీబీఐ అమ్మకానికి ఎందుకంత తొందర?..
కేంద్రానికి కేటీఆర్ సూటి సవాల్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 31

:ప్రభుత్వ రంగ బ్యాంకులంటే జాతీయ ఆస్తులని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. బ్యాంకు విలువను తక్కువగా లెక్కిస్తున్నారన్న నివేదికలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని విలువైన భూముల లెక్కలు సరిగ్గా వేశారా? బిడ్లు రిజర్వ్ ధర కంటే తక్కువకు వస్తే నిబంధనలు ఎందుకు మార్చారు? ఉద్యోగుల ఆందోళనలు ఎందుకు పట్టించుకోవట్లే? అంటూ కేంద్రాన్ని నిలదీశారు. దేశ ఆస్తుల అమ్మకంపై ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.



ఢిల్లీలో ఇండీ కూటమి దండోరా..
రాహుల్ పిలుపు జోరు!

రేపు 1న రామ్‌లీలా మైదానంలో నిరసన.. మార్చ్‌కు దరఖాస్తే రాలేదన్న పోలీసులు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 31

:ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో రేపు 1న దిల్లీలో ఇండీ కూటమి భారీ ర్యాలీకి సిద్ధమైంది. రాజకీయ పార్టీలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు మింటో రోడ్ నుంచి రామ్‌లీలా మైదానం వరకు మార్చ్ ఉంటుందని తెలిపారు. మోదీ, షా, ఎన్నికల సంఘం తీరుపై నిరసనగా ఈ కార్యక్రమమని ఆరోపించారు. అయితే కన్నాట్ ప్లేస్ నుంచి మార్చ్‌కు ఎలాంటి దరఖాస్తు రాలేదని దిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. ఖర్గే నివాసం, కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌కు ప్రైవేట్ వాహనాల్లో వెళ్లేందుకు అభ్యంతరం లేదన్నారు.

అబ్దుల్‌పై ట్రంప్ జిహాదీ ముద్ర..ఎన్నికల ర్యాలీలో మాటల మంటలు!

కుటుంబంపై ఉగ్రవాద సంబంధాల ఆరోపణలు..నిరసనకారులపై ట్రంప్ ఫైర్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 31:



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లోకెక్కారు. మిచిగాన్ నుంచి సెనేట్‌కు పోటీ చేస్తున్న డెమోక్రటిక్ అభ్యర్థి అబ్దుల్ అల్-సయ్యద్‌ను ఉద్దేశించి 'నువ్వొక జిహాదీవి' అంటూ వ్యాఖ్యానించారు. ఆయన కుటుంబానికి ఉగ్రవాద సంబంధాలున్నాయని కూడా ఆరోపించారు. గెలిస్తే జాతీయ భద్రతా సమాచారాన్ని పొందే అవకాశం ఉంటుందని విమర్శించారు. మరోవైపు, ఫ్లోరిడా ఎన్నికల సభలో నిరసనకారులు నాలుగుసార్లు ప్రసంగాన్ని అడ్డుకోవడంతో ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ఇప్పటికే 4.3 కోట్ల మందికి పైగా ఓటు వేసినట్లు సమాచారం.



రూ.24 కోట్ల సైబర్ స్కామ్..ఈడీ కొరడా.. విల్లాలు, ప్లాట్ల గుట్టురట్టు!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 31:

హైదరాబాద్‌లో భారీ ట్రేడింగ్ మోసం బట్టబయలు.. తక్కువ పెట్టుబడికి భారీ లాభాలంటూ నమ్మించి బాధితుడి నుంచి రూ.24.76 కోట్లు కొల్లగొట్టిన అలంరాజు సత్యనారాయణ మూర్తిపై ఈడీ దాడులు చేసింది. మూడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. మ్యూల్ బ్యాంకు ఖాతాలు, నకిలీ కంపెనీలతో డబ్బు మళ్లించినట్లు గుర్తించింది. రూ.6.40 లక్షల నగదు స్వాధీనం.. 11 ఖాతాల్లో రూ.14 లక్షలు నిలిపివేత. మోసపు సొమ్ముతో కొన్న రూ.5 కోట్ల విలువైన విల్లా, ప్లాట్లు కూడా గుర్తించింది. కీలక పత్రాలు, డిజిటల్ ఆధారాలు స్వాధీనం చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేసింది!

ఓటు హక్కుకే ముప్పు..
ఈసీపై ఖర్గే 'మాక్ పార్లమెంట్' అస్త్రం!

మోదీ, షా ఆదేశాలతోనే ఈసీ నడుస్తోందని ఆరోపణ..సీఈసీపై బహిరంగ ప్రజా అభిశంసన తీర్మానం

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 31



:ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశాల మేరకే సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీంతో సామాన్యుడి ఓటు హక్కు ప్రమాదంలో పడిందని వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని ఖర్గే నివాసంలో శనివారం లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అధ్యక్షతన ఇండీ కూటమి 'మాక్ పార్లమెంట్' నిర్వహించింది. ఈ సందర్భంగా సీఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ 'బహిరంగ ప్రజా అభిశంసన' తీర్మానం ప్రవేశపెట్టింది. జ్ఞానేశ్ కుమార్‌పై ఆరోపణలను ఖర్గే సభలో చదివి వినిపించారు.ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన 2023 చట్టాన్ని రద్దు చేయాలని, సీఈసీని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ర×=) ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. సీఈసీ తొలగింపునకు సంబంధించి పార్లమెంటు ఉభయ సభల్లో ప్రతిపక్ష ఎంపీలు ఇచ్చిన నోటీసులను స్వీకరించలేదని ఖర్గే పేర్కొన్నారు. అందుకే మాక్ పార్లమెంట్ నిర్వహించాల్సి వచ్చిందని తెలిపారు.

ఎల్‌నినో ఎఫెక్ట్‌కు సర్కార్ అలర్ట్..తాగునీటికి
రూ.120 కోట్ల వాటర్ ప్యాకేజీ!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 31:



ఎండలు ముదరకముందే తెలంగాణ సర్కార్ ముందస్తు యాక్షన్‌లోకి దిగింది. ఎల్‌నినో దెబ్బకు తాగునీటి కటకట రాకుండా మంత్రి సీతక్క స్పెషల్ ప్లాన్ సిద్ధం చేశారు. సింగూరు నీటిపై ఆధారపడే సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు రూ.120 కోట్లు కేటాయించారు. మిగతా జిల్లాలకు ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున మంజూరు చేశారు. బోర్లు, ట్యాంకర్లు, స్థానిక నీటి వనరులతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు హుకుం జారీ చేశారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించే పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. జనాలకు గుక్కెడు నీటి గోస రాకుండా సర్కార్ ముందస్తు కసరత్తు చేస్తోంది.



ఒమర్ అబ్దుల్లా రెండో పెళ్లి.. జర్నలిస్ట్ నిధి రజ్దాన్‌తో కొత్త జర్నీ!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 31:

జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా జీవితంలో కొత్త అధ్యాయం మొదలైంది. ప్రముఖ జర్నలిస్ట్ నిధి రజ్దాన్‌ను రెండో వివాహం చేసుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించారు. పెళ్లి ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేస్తూ "నిన్న కొత్త ప్రయాణం ప్రారంభమైంది" అని పేర్కొన్నారు. 1994లో పాయల్ అబ్దుల్లాను పెళ్లి చేసుకున్న ఒమర్‌కు ఇద్దరు కుమారులు ఉన్నారు. 2026 జూలై 31న సుప్రీంకోర్టు వారి విడాకులకు ఆమోదం తెలిపినట్లు సమాచారం. తాజా ప్రకటన రాజకీయ, మీడియా వర్గాల్లో చర్చనీయాంశమైంది.

ఉక్కుమనిషికి మోదీ సలాం..
ఏక్తానగర్‌లో ఘన నివాళి!

పటేల్ సేవలు దేశానికి స్ఫూర్తి.. స్టాచ్యూ ఆఫ్ యూనిటీ దగ్గర ప్రముఖుల పుష్పాంజలి!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 31

:భారత ఐక్యతకు ప్రతీక.. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా దేశం ఘనంగా నివాళులర్పించింది. గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో ఉన్న స్టాచ్యూ ఆఫ్ యూనిటీ దగ్గర ప్రధాని మోదీ పూలమాల వేసి అంజలి ఘటించారు. దేశ సమగ్రత కోసం పటేల్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన త్యాగం, అంకితభావం ఆత్మనిర్భర్ భారత్‌కు గొప్ప స్ఫూర్తి అని 'ఎక్స్'లో సందేశం ఇచ్చారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, హోంమంత్రి అమిత్ షా కూడా నివాళులర్పించారు.

ధరల మంట.. భారత్‌పై నిందల వేట!
బంగ్లాలో 'ఢిల్లీ కాదు.. ఢాకా' నినాదాలు!

ఇంధన కొరతపై ప్రజాగ్రహం.. మంత్రుల రాజీనామాకు ఎన్‌సీపీ డిమాండ్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 31:



బంగ్లాదేశ్‌లో ధరల భారం, కరెంటు కోతలు, ఇంధన కొరతతో ప్రజలు రోడ్డెక్కారు. ప్రధాని తారిఖ్ రెహ్మాన్ సర్కారుకు వ్యతిరేకంగా ఢాకాలో ఎన్‌సీపీ భారీ ర్యాలీ నిర్వహించింది. కన్వీనర్ నహీద్ ఇస్లాం నేతృత్వంలో వేలాది మంది పాల్గొని 'ఢిల్లీ కాదు.. ఢాకా' అంటూ భారత్ వ్యతిరేక నినాదాలు చేశారు. భారత్‌పై పలు ఆరోపణలు చేసిన నహీద్.. హోంమంత్రి, ఇంధన మంత్రి రాజీనామాలకు డిమాండ్ చేశారు. దిగకపోతే ప్రధాని నివాసం ముట్టడిస్తామని హెచ్చరించారు. మరోవైపు 8.5 శాతం ద్రవ్యోల్బణం, దిగుమతులపై ఇంధన ఆధారపడటం బంగ్లా ఆర్థిక పరిస్థితిని మరింత ఇబ్బందుల్లోకి నెట్టాయి. గంగా జలాల ఒప్పందం డిసెంబరుతో ముగియనుండటంతో ఇరు దేశాల సంబంధాలపై కొత్త చర్చ మొదలైంది.

ట్రెండింగ్, క్రైం

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

రైతు బిడ్డకు బిగ్‌బాస్ షాక్.. 8వ వారం ఎవరి ఔట్?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 31

:బిగ్‌బాస్ తెలుగు-10 హౌజ్‌లో ఎనిమిదో వారం ఎలిమినేషన్ టెన్షన్ పీక్స్‌కు చేరింది. కామనర్‌గా వచ్చి స్ట్రాంగ్ కంటెస్టెంట్‌గా నిలిచిన రైతు బిడ్డ సుధీర్ ఔట్ అంటూ సోషల్ మీడియాలో జోరుగా టాక్ నడుస్తోంది. అయితే పవర్ గేమ్‌తో చివరి నిమిషంలో సేఫ్ అయ్యాడు. ప్రస్తుతం ఝాన్సీ, రోహిత్, వంశీ, రామ్ ప్రసాద్, శివ, సుధీర్, వర్షిణి, రామకృష్ణ నామినేషన్స్‌లో ఉన్నారు. టాప్ ఓటింగ్‌పై క్లారిటీ లేకపోగా.. ఎలిమినేషన్ ఎవరికి ముప్పోనని హౌజ్‌లో ఫుల్ టెన్సన్ ..ఆడియెన్స్‌లో ఉత్కంఠ!



పూల అందంలో శివాత్మిక.. ట్రెడిషనల్ లుక్‌లో అదుర్స్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 31:

శివాత్మిక రాజశేఖర్ గ్రేస్ ఫుల్ లుక్ తో అందరి మనసులు దోచుకుంది. లేత రంగు డ్రెస్‌పై పింక్, ఆరెంజ్ ఫ్లవర్స్ స్పెషల్ అట్రాక్షన్ కాగా.. గోల్డెన్ చోకర్, సింపుల్ రింగ్స్‌తో ఎలిగెంట్ లుక్‌కు రాయల్ టచ్ ఇచ్చింది.



బ్లాక్ అండ్ గోల్డ్‌లో సాన్యా రాయల్ షో.. పండగకు గ్లామర్ టచ్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 31:

సాన్యా మల్హోత్రా రాయల్ బ్లాక్ లుక్ తో అదరగొట్టింది. మాంగ్ టిక్కా, యూనిక్ ఇయర్ రింగ్స్, నీట్ హెయిర్ బన్‌తో ట్రెడిషనల్ ఇండియన్ క్రాఫ్ట్‌కు మోడ్రన్ ఎలిగెన్స్ జోడించి పండగ శోభను డబుల్ చేసింది. ఆమె రాయల్ లుక్ ఇప్పుడు ఫ్యాషన్ లవర్స్‌ను ఫిదా చేస్తోంది!

చావు అంచునా చెదరని ప్రేమ.. భార్యతో మరోసారి పెళ్లి!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 31



:22 ఏళ్ల కాపురం.. క్యాన్సర్‌తో చివరి పోరాటం.. అయినా భార్యతో మరోసారి పెళ్లి చేసుకోవాలన్న భర్త కోరిక.. అమెరికాలోని ఆర్కాన్సాస్‌కు చెందిన బ్రయాన్ రోజ్‌కు నాలుగో దశ క్యాన్సర్. భార్య టెర్రీ రోజ్‌తో 22వ మ్యారేజ్ యానివర్సరీ సందర్భంగా మళ్లీ పెళ్లి ప్రమాణాలు చేయాలనుకున్నాడు. ఓ సంస్థ ఆ కోరిక నెరవేర్చింది. హాస్పిస్ కేంద్రంలో కేక్, సెలబ్రేషన్స్‌తో వేడుక నిర్వహించారు. ఈ లవ్ స్టోరీ చూసి నెటిజన్ల కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి. 45 ఏళ్లు దాటినవారు కొలొనోస్కోపీ పరీక్ష చేయించుకోవాలని బ్రయాన్ సూచించాడు.



ఆర్ సీ17లో తెలుగమ్మాయి ఎంట్రీ.. చరణ్ పక్కన సాత్విక లక్కీ ఛాన్స్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 31:

మెగా ఫ్యాన్స్‌కు కిర్రాక్ న్యూస్! గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, సుకుమార్ కాంబోలో వస్తున్న =జ17పై అప్పుడే భారీ హైప్. నవంబర్ 1న పూజా కార్యక్రమాలు జరగనున్నట్లు టాక్. హీరోయిన్‌గా తెలుగమ్మాయి సాత్విక వీరవల్లి పేరు వినిపిస్తోంది. అమెరికాలో ఇంజినీరింగ్.. శాస్త్రీయ నృత్యంలో ప్రావీణ్యం ఆమె స్పెషాలిటీ. దుల్కర్ సల్మాన్ జోడీగా 'ఆకాశంలో ఒక తార'తో తెరంగేట్రం చేయబోతోంది. ఫస్ట్ సినిమా రిలీజ్ కాకముందే మెగా ఛాన్స్ అంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం.. మేకర్స్ నుంచి అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది!

స్కూల్‌కెళ్లిన పాపకు నరకం.. రాళ్లు, కుండీతో చిన్నారిపై దాడి!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 31



: అయ్యో పాపం.. అరేళ్ల పసిపాపపై ఎనిమిదేళ్ల బాలుడి దాడి! హర్యానాలోని పంచకుల స్కూల్‌లో దారుణం జరిగింది. తండ్రి పిలుస్తున్నాడంటూ పక్క గదిలోకి తీసుకెళ్లి రాళ్లు, ఫ్లవర్ పాట్‌తో విచక్షణారహితంగా కొట్టినట్లు బజుఎలో రికార్డయ్యింది. స్పృహ కోల్పోయినా వదల్లేదట! తీవ్ర గాయాలతో చిన్నారిని చండీగఢ్ పీజీమర్ కు తరలించారు. అక్టోబర్ 28న జరిగిన ఘటనపై విద్యాశాఖ ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. స్కూల్ సెక్యూరిటీ ఎక్కడ? టీచర్ల నిఘా ఏమైంది? అంటూ దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది.



రాక రాక వచ్చిన వాన..నాలా నీళ్లల్ల మందుబాబుల నాగిని స్టెప్పులు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 31:

హైదరాబాద్‌లో శుక్రవారం వాన దంచికొట్టింది.. రోడ్లన్నీ జలమయం, ట్రాఫిక్ జామ్‌తో జనాలకు కిర్రాక్ కష్టం! ఈలోగా కృష్ణానగర్ మెయిన్ రోడ్డుపై ఓ మందుబాబు మస్తు హంగామా చేశాడు. మోకాళ్ల లోతు వరద నీళ్లలో పడుకుని నాగిని డ్యాన్స్‌తో హల్‌చల్ చేశాడు. వాహనాలు పోతున్నా పట్టించుకోలే.. చివరికి ట్రాఫిక్ పోలీసులే వచ్చి పక్కకు తప్పించారు. బహదూర్‌పురాలో అత్యధికంగా 8.5 సెంటీమీటర్ల వర్షపాతం.. వానొస్తే వాహనదారులకు టెన్షన్.. మందుబాబుకు మాత్రం ఫుల్ ఎంజాయ్‌మెంట్!



హాలోవీన్ లుక్‌లో ఖుషీ కపూర్.. థ్యాంక్యూ కా ధమాకా!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 31:

కామిక్ స్టైల్ బ్యాక్‌డ్రాప్‌లో ఖుషీ కపూర్ టాయ్ బాక్స్ లతో అదరగొట్టింది. నడుముపై చేతులేసి ఇచ్చిన బోల్డ్ పోజ్‌కు గోల్డెన్ కఫ్స్, స్టార్ క్రౌన్, రెడ్ బూట్స్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి. సోషల్ మీడియాలో ఆమె స్టైలిష్ లుక్ ఇప్పుడు ఫుల్ వైరల్ టాక్!

ఒక్క మాటకే రూ.2 కోట్లు.. డార్లింగ్ అంటే దానంలోనూ రారాజే!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 31:

మా ఓల్టేజ్ హోం కోసం అడిగితే చాలు.. ప్రభాస్ వెంటనే రూ.2 కోట్లు ఇస్తానన్నాడని నటుడు శివాజీ రాజా వెల్లడించారు. "మంచి పనికోసమే కదా డార్లింగ్" అంటూ పెద్ద మనసు చాటుకున్నాడట. 40 ఏళ్ల సినీ ప్రస్థానంలో మా సేవ కోసం ఎన్నో త్యాగాలు చేశానని, అర్ధరాత్రి చిన్న ఆర్టిస్టులకూ అండగా నిలిచానని శివాజీ రాజా ఇంట ర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. స్టార్‌డమ్‌లోనే కాదు.. సేవాగుణంలోనూ ప్రభాస్ కింగ్ అంటూ అభిమానులు ఫిదా అవుతున్నారు!



ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396